ఓలియో ఓలియో హొరెత్తావే గోదారీ ఎల్లువై తుళ్ళావిలా గట్టుజారి

ఓలియో ఓలియో ఊరేగావే సింగారీ ఇంతకీ ఏడుందే అత్తింటి దారీ

హోయ్‌నా హోయ్‌నా హోయ్‌నా హోయ్‌నా

హోయ్‌నా ఏం చాందినిరా హోయ్‌నా ఏం చమక్కిదిరా హోయ్‌నా ఏం మెరిసెనురా కన్నులారా

హోయ్‌నా వెన్నెల నదిరా హయ్‌నా వన్నెల నిధిరా హయ్‌నా ఏం కులికెనురా కన్నె తారా

ఆ కన్నుల్లో కొలువై ఉండేందుకు నీలాకాశం వాలదా

ఆ గుండెల్లో లోతుని కొలిచేందుకు సంద్రం సెలయేరైందిరా ॥ హోయ్‌నా ॥

వగలమారి నావ హోయలు మీరినావ అలలు ఊయలూగినావ

తళుకు చూపినావ తలపు రేపినావ కలల వెంట లాగినావ

ఓ.. సరదాగ మితిమీరి అడుగే ఏమారి సుడిలో పడదోసే అల్లరి

త్వరగా సాగాలి దరికే చేరాలి పడవా వోదాంపద ఆగకేమరీ ॥ హోయ్‌నా ॥

నీటిలోని నీడ చేతికందుతుందా తాకిచూడు చెదిరిపోదా

గాలిలోని మేడ మాయలేడికాద తరిమిచూడు దొరుకుతుందా

చక్కానిదానా చుక్కానికానా నీ చిక్కులన్నీ దాటగా

వద్దూ అనుకున్నా వదలను సెరజాణా నేనే నీ జంటని రాసి ఉందిగా ॥ హోయ్‌నా ॥



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org